# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఇవ్వలేని ప్రభుత్వం

## కాంట్రాక్టర్లకు కమీషన్ల కోసం వేల కోట్లు చెల్లిస్తోంది: హరీష్ రావు

**సిద్దిపేట , జనవరి 27**
**( వుదయం ప్రతినిధి) :**

:బడా కాంట్రాక్టర్ల కమీషన్ల కోసం సుమారు 30 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు తీర్చడానికి మాత్రం మనసు చూపడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి హాజరైన హరీష్ రావు, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటకు సొంత ఎన్జీవో భవన్ ఉండటం గర్వకారణమన్నారు. గత 22 సంవత్సరాలుగా గణతంత్ర దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉత్తమ ఉద్యోగులు, పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతుండటం అభినందనీయమన్నారు.మంచి ఉద్యోగులను, ఉపాధ్యాయులను గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించినట్లేనని, మంచిని ప్రేమించి కొనసాగించడమే లక్ష్యమని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్ల రెండు నెలలు దాటిందని, ఇప్పుడు ప్రజలకు నిజమైన పాలన ఏంటో అర్థమవుతోందని అన్నారు. కేసీఆర్ గారి పాలన ఎంత బాగుండేదో నేడు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.కేసీఆర్ ప్రభుత్వం ఒకసారి 42 శాతం, మరోసారి 30 శాతం కలిపి మొత్తం 72 శాతం పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులను గౌరవించిందని గుర్తుచేశారు. కానీ నేడు ఉద్యోగ సంఘాల నాయకులు కనీసం పీఆర్సీ గురించి అడిగే పరిస్థితి కూడా లేదని, ప్రశ్నిస్తే ఏసీబీ దాడులతో భయపెడుతున్నారని ఆరోపించారు.విద్యార్థులు ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సిట్ నోటీసులు ఇస్తూ ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారని విమర్శించారు.గత రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 95 వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులకు టెండర్లు పిలిచి అవార్డు చేసిందని, అందులో సుమారు 30 వేల కోట్ల రూపాయల కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని అన్నారు.డబ్బులు లేవని కాదు, ఇవ్వాలనే మనసు లేకనే ఉద్యోగులకు బకాయిలు ఇవ్వడం లేదని హరీష్ రావు వ్యాఖ్యానించారు

.మూసీ సుందరీకరణకు లక్ష కోట్లు, ఫ్యూచర్ సిటీకి లక్ష కోట్లు, హ్యామ్ రోడ్లకు 15 వేల కోట్లు, గోదావరి నీళ్ల మళ్లింపుకు 8 వేల కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు 20 వేల కోట్లు ఖర్చు చేస్తూ ఉద్యోగుల విషయంలో మాత్రం డబ్బులు లేవనడం హాస్యాస్పదమన్నారు.ఐదు డీఏలు, పీఆర్సీ, జీపీఎఫ్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, రిటైర్డ్ ఉద్యోగులకు ఏడాది గడిచినా డబ్బులు రాని దుస్థితి నెలకొందని చెప్పారు.తాను ఫైనాన్స్ మంత్రిగా పనిచేశానని, ఒకటో తారీకు జీతం వెనుక ఉన్న మతలబు తనకు బాగా తెలుసని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్బీఐ ఓవర్‌డ్రాఫ్ట్ పరిమితి 1400 కోట్లే ఉండేదని, ప్రస్తుతం దాన్ని 2400 కోట్లకు పెంచి ఆ డబ్బులతో జీతాలు ఇస్తున్నారని అన్నారు. ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత ఏమీ లేదన్నారు.బీఆర్ఎస్ పాలనలో 18 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయితే నెల, రెండు నెలల్లోనే అన్ని బెనిఫిట్లు ఇచ్చామని, కానీ నేడు కమిషన్లు ఇస్తే తప్ప రిటైర్డ్ ఉద్యోగులకు పైసలు రావడం లేదని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగులంటే ముఖ్యమంత్రికి చిన్నచూపు ఉందన్నారు.రేవంత్ రెడ్డి పాలన వల్ల రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుదేలైందని, అవసరానికి ప్లాట్లు అమ్ముకుందామన్నా కొనే నాథుడు లేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.కేసీఆర్ గారు రాష్ట్ర ప్రతిష్టను, ఆదాయాన్ని పెంచితే, రేవంత్ రెడ్డి అద్భుతమైన రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి దివాలా దిశగా తీసుకెళ్తున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, కరెంట్, డీఏలు ఎప్పుడూ ఆగలేదని గుర్తుచేశారు.సిద్దిపేటపై రాజకీయ ఈర్ష్యతో వెటర్నరీ కాలేజీ, వెయ్యి పడకల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పది ఏళ్లలో సిద్దిపేటను ఇరవై ఏళ్లు ముందుకు తీసుకెళ్లామని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిని వెనక్కి నెట్టేస్తున్నారని అన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పక్షాన మీలో ఒక్కడిలా ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని, నిలదీస్తామని, అవసరమైతే పోరాటం చేస్తామని హరీష్ రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు: సాదుల నాగభూషణంప్రధాన కార్యదర్శి: కోమండ్ల విక్రమ్ రెడ్డిఆర్థిక కార్యదర్శి: కల్లెపల్లి శ్రీనివాస్సభ్యులు: గ్యాదరి పరమేశ్వర్, సాదుల యాదగిరి, శ్రీనివాసరావు,
ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో
## మాజీ మంత్రి హరీష్ రావు



**సిద్దిపేట , జనవరి 27**
**( వుదయం ప్రతినిధి) :**

:సిద్దిపేట పట్టణంలోని వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీష్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ మహిళా విభాగం, యూత్ విభాగం నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ..ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమాలకు నాంది పలికిన పట్టణం మన సిద్దిపేట అని పేర్కొన్నారు. అలాంటి కార్యక్రమాల్లో ముందుండేది ఎప్పుడూ ఆర్య వైష్యులేనని స్పష్టం చేశారు.గల్లీ స్థాయి నుంచి ఢిల్లీ దాకా, గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్య వైష్యులు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. వ్యాపార రంగంలో ఎంత కష్టపడతారో, అదే స్థాయిలో ప్రేమతో, నిబద్ధతతో సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటారని అన్నారు.ఆధ్యాత్మిక, దైవిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్య వైష్యుల సేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలకు పెట్టింది పేరు సిద్దిపేటేనని, ఈరోజు వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పడటం సంతోషకరమని తెలిపారు.గతంతో పోల్చితే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అటువంటి మంచి కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హరీష్ రావు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, మహిళా విభాగం, యూత్ విభాగం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ గెలుపు ను కేసీఆర్ కు  గిఫ్ట్‌గా ఇయ్యాలే

**బలంగా ఉన్నా ప్రయత్నం చేయకుంటే ఫలితం రాదు**
**బాధ్యతాయుతంగా పని చేసి విజయం సాధించుకోవాలి**
**మున్సిపల్ ఎన్నికల బీఆర్ఎస్ సమన్వయకర్త శ్రీధర్ రెడ్డి**

**మంథని , జనవరి 27**
**( వుదయం ప్రతినిధి) :**

మన పోటీ చేసే వార్డులు, ప్రాంతాల్లో ఎంత అనుకూలత ఉన్నా ఓటరు ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించాలని తెలంగాణ రాష్ట్ర విద్య సంక్షేమం,మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మెన్, మంథని మున్సిపల్ ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని నాయకులకు, పార్టీశ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బలమైన నాయకత్వం ఉందన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన నాటి నుంచి అనేక ఎన్నికలు చూశానని, ఎక్కడకు వెళ్లినా గ్రామీణ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కోసం బలంగా పని చేసి అధికారంలోకి రావాలనే కోరిక పార్టీ శ్రేణుల్లోకన్పించిందన్నారు.అధికారంలో లేకపోయినా రెండేళ్లకాలంలో అధికార పార్టీ ఎంత ఒత్తిడి తెచ్చినా గ్రామస్థాయిలో ఒక్కరు కూడా పార్టీని వీడకపోవడమే పార్టీకి ఉన్న బలమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందనే ప్రజల్లో ఏర్పడిన నమ్మకం నాయకులకు అర్థం అవుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం పాలించిన తీరు, మళ్లీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాల వ్యత్యాసాన్ని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. ఈనాడు ప్రజల మనసులో ఉన్నదాన్ని నిజం చేయాలంటే బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే పార్టీశ్రేణులు క్రమశిక్షణతో సమిష్టిగా పనిచేసి గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం జరిగిందని, రాబోయే మున్సిపల్ ఎంపీటీసీ జెడ్పీటీసీలను అదే తరహాలో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలే కీలకమని, ఇక్కడ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రమంలో అనేక ఒత్తిడికి గురయ్యే అవకాశాలు ఉంటాయని, ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తలొగ్గవద్దని, దేనికి భయపడవద్దన్నారు. ఇప్పటికే పదమూడు వార్డుస్థానాల్లో ఐదు, ఆరు మనకే వస్తుందని చెబుతున్నారని, కానీ మరింత బలంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధి తప్పితే గతంలో, ప్రస్తుత రెండేళ్లలో మంథని అభివృద్ధికి నోచుకోలేదని బయట కొందరు తనతో చెప్పారని ఆయన గుర్తు చేశారు. ప్రలోభాలు, అసత్యప్రచారాలతో శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే గెలిచే అవకాశం వచ్చిందన్నారన్నారు.  కేసీఆర్ పదేండ్ల కాలంలో రాష్ట్రం మొత్తానికి ఎంత అభివృద్ధి చేసిండో ఆ ధైర్యన్ని నింపుకుని ముందుకు సాగాలన్నారు ముఖ్యంగా ప్రతి కార్యకర్త సమయపాలన పాటించాలని, సమయం వృధా చేస్తే ఫలితం దక్కదనే విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర నాయకత్వం కేసీఆర్ కేటీఆర్ హరీష్‌రావు సంఘటితంగా గెలుపుకోసం ఎదురుచూస్తాండ్లని, మంథని మున్సిపల్ గెలుపు పత్రాన్ని వారికి గిఫ్ట్ ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపు దిశగా పనిచేయాలి....– మున్సిపల్ ఎన్నికలని హడావుడి చేస్తున్న ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్– అధికారంలో లేకున్నా మానీఫెస్టో పెట్టి మరిచిన చరిత్ర ఎమ్మెల్యేది – రెండేళ్ల వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలి– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపు దిశగా పనిచేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికనైనా బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు నేను గెలిస్తే చాలు అనుకుంటారని,కానీ బీఆర్ఎస్ పార్టీ మాత్రం కింది నుంచి పైవరకు అందరూ గెలిచి గౌరవించబడాలనే సంకల్పంతో ముందుకు వెళ్తుందన్నారు. ప్రజల్లో ఉండాలే ప్రజల కోసమే పనిచేయాలన్నదే బీఆర్ఎస్ సిద్దాంతమన్నారు. మంథనిలో మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ హడావుడి చేస్తున్నాడని, రెండేళ్ల కాలంలో కనీసం రెండు పనులు పూర్తి చేయలేదనే విషయాన్ని గమనించాలన్నారు. కేవలం ఓట్ల కోసమే మంథని ఎమ్మెల్యే ఉంటున్నాడని, ఏనాడు ప్రజల గురించి ఆలోచన చేయలేదన్నారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం లేకపోయినా మంత్రి కాకపోయినా ఒక ఎమ్మెల్యేగా మానీఫెస్టో తీసి మరిచిపోయిన చరిత్ర ఆయనదేనన్నారు. ఎన్నికలు వస్తాయని ప్రజల వద్దకు పోవాలని ఓట్లు ఎలా అడుగాలనే భయం లేదన్నారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లకంటే ఎక్కువగా మానీఫెస్టో పెట్టిన ఘనత మంథని ఎమ్మెల్యేదని ఆయన ఎద్దేవా చేశారు.  షాడో ముఖ్యమంత్రిగా ఉండే మంథని ఎమ్మెల్యేకు ఏనాడు ఓటర్లుగా సమాజంలో మనుషులుగా కన్పించరన్నారు. మంథని పట్టణ ప్రజలకు మంత్రి మాట ఇచ్చి తప్పాడని ఆయన గుర్తు చేశారు.ఆనాడు తమ హయాంలో మున్సిపల్ చైర్ పర్సన్‌గా పుట్ట శైలజ ఉదయం 4గంటలకే వార్డు సందర్శనలు చేసి సమస్యలు పరిష్కరించేవారనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. స్మశానవాటిక, ఆధునిక టెక్నాలజీతో దోభీఘాట్ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తే ఆ స్థలాన్ని కుల సంఘాలకు అప్పగించిన విషయం వివరించాలన్నారు. అభివృద్ది అంటూనే ఒక వైపు నిర్వీర్యం చేస్తూ మరోవైపు నాశనం చేస్తున్నాడన్నారు. రెండేళ్ల కాలంలో ఇండ్లు కూలగొట్టాడే కానీ ఒక్క ఇళ్లు కట్టించలేదని ఆయన విమర్శించారు. ప్రతి కార్యకర్త సమిష్టిగా సమన్వయంతో పని చేసి వంద శాతం ఫలితాలను సాధించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించి నాయకులకు అందజేశారు....




# మంథని మున్సిపల్ బరిలో జనసేన

## అన్ని వార్డుల్లో పోటీ చేస్తాం మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాయ రమేష్

**మంథని , జనవరి 27**
**( వుదయం ప్రతినిధి) :**

మంథని మున్సిపల్ పరిధిలో జనసేన పార్టీ ఉంటుందని మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాయ రమేష్ స్పష్టం చేశారు. మంగళవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో జనసేన ఇన్చార్జి మాయ రమేష్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల నుండి పోటీ చేస్తున్నామని ఆయన వివరించారు. తెలంగాణ అంటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఎనలేని అభిమానమని అన్నారు. జనసేనాని ఇష్టదైవమైన కొండగట్టు అంజన్న ఇచ్చిన ధైర్యంతో మంథని మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి తీరుతామని ఆయన తెలిపారు. త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని ఆయన ఖరారు చేశారు. జనసేన పార్టీకి అధికార చిహ్నమైన గాజు గుర్తు ఉందని, అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఎన్నికల్లో ముందుకు వెళ్తామని ఆయన వివరించారు.  పార్టీ అభ్యర్థుల పేర్లు పరిశీలనలో ఉన్నాయని, పలు పార్టీల నుండి ఆశావాహులు జనసేన నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. పార్టీల్లో కొనసాగుతున్న సీనియర్లకు అవకాశం కల్పిస్తామని, కచ్చితంగా మంథని మున్సిపల్ ఎన్నికల్లో జనసేన విజయం సాధించడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల పార్టీ అధ్యక్షుడు బూడిద అనిల్, ముత్తారం పార్టీ అధ్యక్షుడు సట్ల సతీష్, జనసేన నాయకురాలు అంజలి, పార్టీ యువ నాయకులు గాజుల హరీష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.




### దేశవ్యాప్త సమ్మెలో
# ఉద్యోగ కార్మికులు పాల్గొనాలి




**మంథని జనవరి 27**
**(వుదయం ప్రతినిధి ):**

దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగ కార్మికులు పాల్గొనాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ కోరారు. మంగళవారం మంథనిలో సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ రాజశేఖర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదయ్య కార్మికులు సమ్మె నోటీసులు అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని 2025 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని తెలిపారు. తదితర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగ కార్మికులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లేష్,
చందు, గట్టయ్య, అనిల్, రాధమ్మ, రమ, తదితరులు పాల్గొన్నారు

# అరణ్య సంరక్షణతోనే గ్రామీణ ఆర్థికాభివృద్ధి.

**ఖమ్మం, , జనవరి 27**
**( వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ రైజింగ్ – విజన్ 2047కు అనుగుణంగా, అరణ్యాలపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించడం, అక్రమ ఆక్రమణలను నియంత్రించడం, అలాగే మానవ–వన్యప్రాణి సంఘర్షణలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా ఖమ్మం జిల్లా అటవీ శాఖ ముందడుగు వేసిందని,




అరణ్య సంరక్షణను గ్రామీణ ఆర్థికాభివృద్ధితో అనుసంధానిస్తూ, అరణ్యాలపై ఆధారపడే సముదాయాలకు స్థిరమైన గ్రీన్ జీవనోపాధులు కల్పించే దిశగా జిల్లా అరణ్య అధికారి, ఖమ్మం ప్రతిపాదించిన వినూత్న కార్యక్రమమే “తెలంగాణ వన్ జీవన్‌ధారా – ఖమ్మం” అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన “తెలంగాణ వన్ జీవన్‌ధారా – ఖమ్మం (TVJ–Khammam)” పైలట్ ప్రాజెక్టును పార్లమెంట్ సభ్యులు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,
“అడవులను రక్షించుకుంటూనే సముదాయ ఆధారిత గ్రీన్ జీవనోపాధులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని అన్నారు. “తెలంగాణ రైసింగ్ – విజన్ 2047” లక్ష్యాలకు అనుగుణంగా వన సంరక్షణ సమితులను (VSS) స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్దే ఈ వినూత్న ప్రయత్నాన్ని ఎంపీ ప్రశంసించారు.
కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో అరణ్య సంరక్షణ ఫలితాలు మరియు సముదాయ ఆదాయం రెండింటినీ ఒకే పాలనా వ్యవస్థలో అనుసంధానిస్తూ స్థిరమైన జీవనోపాధులను అమలు చేయడమే ఇట్టి ప్రాజెక్టు లక్ష్యమని తెలిపారు.
అరణ్యాలను నాశనం చేయకుండా, అరణ్యాల నుంచే ఆదాయం అనే సిద్ధాంతమే ఈ కార్యక్రమానికి పునాది అని జిల్లా అటవీ అధికారి తెలిపారు. వన సంరక్షణ సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, పర్యావరణ భద్రతతో పాటు గ్రామీణ సమగ్రాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అన్నారు. నైపుణ్యాభివృద్ధి, యూనిట్ల స్థాపన, మార్కెట్ అనుసంధానం, ప్రభుత్వ, కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యాల ద్వారా వన సంరక్షణ సమితులను పనితీరు ఆధారిత సముదాయ సంస్థలుగా అభివృద్ధి చేస్తామన్నారు.  నెలవారీ కెపిఐలు, పారదర్శక లెక్కలు, ఆడిట్ క్రమశిక్షణతో ప్రాజెక్టు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్న యూనిట్ల బలోపేతం
వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, ఆటోలు, టెంట్ యూనిట్లు, లీఫ్ ప్లేట్ యూనిట్లు వంటి ఆస్తులను వ్యాపార ప్రణాళికలు, మార్కెట్ లింకేజీల ద్వారా స్థిర ఆదాయ వనరులుగా అభివృద్ధి చేయనున్నట్లు అటవీ అధికారి అన్నారు.
కేంద్ర పథకాలు జిఐఎం, కాంపా, నేషనల్ బాంబు మిషన్, పీఎంఇజిపి / ఎంఎస్ఎంఇ, పీఎం కెఇవై, పీఎం సూర్య ఘర్ తదితర పథకాలు సద్వినియోగం చేసుకొనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ, సెర్ప్, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ ల సహకారం తీసుకోనున్నట్లు అటవీ అధికారి అన్నారు.భాగస్వామ్యాలు: జెఐసిఏ, సిఎస్ఆర్ సంస్థలు, ఎన్జీవోస్ ల భాగస్వామ్యం తీసుకుంటామన్నారు. “తెలంగాణ వన్ జీవన్‌ధారా – ఖమ్మం” ద్వారా వన సంరక్షణ సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, అరణ్య సంరక్షణతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధించడం ఈ విధానం ప్రధాన లక్ష్యమని,ఈ కార్యక్రమం 2047 నాటికి జిల్లా అంతటా విస్తరించి, ఖమ్మం జిల్లాను పర్యావరణ–ఆర్థిక వృద్ధిలో అగ్రగామిగా నిలబెడుతుందని జిల్లా అటవీ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి ,
అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శత చండీ మహా యోగంతో సిద్దిపేటలో మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**సిద్దిపేట  జనవరి 27**
**(వుదయం ప్రతినిధి ):**

:సిద్దిపేట జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో 126 సంవత్సరాల వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల కోలాహలంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ మహా మ్మాయి దేవి శత చండీ మహా యోగం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతోంది.ఈ బ్రహ్మోత్సవాలను శ్రీశ్రీశ్రీ మహమ్మయి దేవి ఆలయ కమిటీ, పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో, సిద్దిపేట జిల్లా పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ధర్మవరం బ్రహ్మం నేతృత్వంలో నిర్వహిస్తున్నారు.బ్రహ్మోత్సవాలు జనవరి 27, 2026 నుంచి ఫిబ్రవరి 7, 2026 (శనివారం) వరకు ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతాయి. లోక కళ్యాణం, సమస్త ప్రజల శ్రేయస్సు కోసం ఈ పూజా కార్యక్రమాలు వేద పండితుల సహకారంతో శాస్త్రోక్తంగా నిర్వహించబడుతున్నాయి.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, హోమాలు, చండీ యాగాలు భక్తుల విశేష పాల్గొనడంతో కొనసాగుతున్నాయి. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా జరిగే శ్రీశ్రీశ్రీ మహమ్మయి దేవి వార్షిక బ్రహ్మోత్సవాల తరహాలోనే సిద్దిపేటలోని ఈ ఉత్సవాలు కూడా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో మారుమోగుతుండగా, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## కాంగ్రెస్ బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదు ఎంపీ డీకే అరుణ



**గద్వాల జనవరి 27 (వుదయం ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజారిటీ అందించాలని ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు మంగళవారం రోజు గద్వాలలో డీకే అరుణ సొంత నివాసంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె అధికార ప్రతిపక్ష పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారుప్రధానాంశాలు అభివృద్ధి శూన్యం గత పదేళ్లుగా గద్వాల అభివృద్ధికి నోచుకోలేదని ప్రజలను కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు నిలువునా మోసం చేస్తున్నా యని విమర్శించారు గత వైభవం తాను మంత్రిగా ఉన్నప్పుడే పిల్లిగుండ్లలో 3 వేల మందికి పట్టాలు ఇచ్చానని 78 ఎకరాల భూమి సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలు పంచానని గుర్తు చేశారు ఎమ్మెల్యేపై విమర్శలు గద్వాల శాసనసభ్యులు ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా క్లారిటీ లేదని అభివృద్ధి పేరుతో ఓట్లు అడిగే నైతిక హక్కు ఆయనకు లేదని మండిపడ్డారు

చేనేత నిర్లక్ష్యం గద్వాల చీరలకు గుర్తింపు ఉన్నా చేనేత పార్ కు అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారుబీజేపీకే పట్టం పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన 21 వేల ఓట్ల మెజారిటీని మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగించి ప్రతి వార్డులో బీజేపీ జెండా ఎగురవేయాలని కోరారు

# వాహనాల దారులన్నీ మేడారం వైపే

వాహనాల దారులన్నీ మేడారం సమ్మక్క సారమ్మ తల్లుల వైపే

గద్దెల వద్దకు రేపు ఎల్లుండి సమ్మక్కసారలమ్మ రాక.శుక్రవారం శనివారం భక్తులకు సమ్మక్కసారలమ్మ తల్లుల దీవెనలు

**ఖానాపురం, జనవరి 27 (వుదయం ప్రతినిధి):**

వాహనాల దారులన్నీ మేడారం సమ్మక్క సారదమ్మ జాతర వైపే భక్తుల వాహనాలు తరలి వెళుతున్నాయి. నేడు బుధవారం సార్లమ్మతల్లిని కన్నేపల్లి వద్ద గిరిజన పూజారులు ప్రత్యేక పూజలు అనంతరం భారీ బందోబస్తు మధ్య మేడారం గద్దె వద్దకు తీసుకొస్తారని, గురువారం సమ్మక్కతల్లిని చిలకల గుట్టు వద్ద గిరిజన పూజారులు ప్రత్యేక పూజలు చేసి భారీ బందోబస్తు మధ్య మేడారం గద్దె వద్దకు తీసుకొస్తారని శుక్రవారం శనివారం సాయంత్రం వరకు భక్తులకు గద్దెలపై ఆశీస్సులైన సమ్మక్క సారలమ్మ తల్లులు భక్తులకు దీవెనలు అందిస్తారని భక్తుల నమ్మకం. తల్లుల దీవెనలు శనివారం సాయంత్రం వరకు భక్తులకు దీవెనలను అందించి అనంతరం తల్లులు వన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తున్నట్లు అధికార యంత్రాంగం ఆలయ పూజారు ప్రజలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ



దర్శనం కోసం అశేష జనం తరలి వెళ్తున్నారు. ఈ నాలుగు రోజులు మేడారం సమ్మక్క సారలమ్మ పరిసర ప్రాంతాలలో ఎటు చూసినా జన ప్రవాహం కనుచూపుకు అందని రీతిలో భక్తులు ఉంటారు. మంగళవారం ఉదయం నుంచి ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై ఖానాపురం వద్ద క్షణం తీరిక లేకుండా మేడారం వైపు భక్తుల వాహనాలు తరలి వెళ్తున్నాయి.

ఈ నాలుగు రోజులు ఎన్ హెచ్ 365 జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న గ్రామాల ప్రజలతో పాటు ఎన్ హెచ్ 365 జాతీయ రహదారికి అనుకొని ఉన్న గ్రామాల ప్రజలు రహదారిని క్రాస్ చేసేటప్పుడు ప్రజలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ ఆయా గ్రామాల ప్రజలకు తెలుపుతూ, మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులను తీసుకువెళ్లే వాహనదారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు ఎస్ఐ తెలిపారు.

## క్షయ నిర్ధారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్




**నాగర్ కర్నూల్ జనవరి 27 (వుదయం ప్రతినిధి) :**

గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహించినప్పుడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ అన్నారు మంగళవారం నాడు ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలంలోని పుల్జాల మరియు మల్కాపూర్ గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ క్షయవ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చును. క్షయ వ్యాధికి ఉచితంగా మందులతో పాటుగా పోషకాహార కిట్ ను అందజేస్తున్నామని, మంచి మాంసకృతులు గల పోషకాహార కిట్ ను వినియోగించడం వల్ల క్షయ వ్యాధి నుంచి తొందరగా కోలుకుంటారు.క్షయ వ్యాధి సోకే అవకాశం గల మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానము, మద్యపానం చేసేవారు, వయోవృద్ధులు, బరువు తక్కువ ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకుని కోలుకున్న వారు, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు తదితరులు క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలిపారు. నేడు రవి శంకర్ కళాజాత బృందము పులిజాల మరియు మల్కాపూర్ గ్రామంలో క్షయ లక్షణాలు ,వ్యాప్తి, నివారణ, చికిత్స, పోషకాహారం గురించి పాటల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సబ్జెక్ట్ అలీ, ఎం ఎల్ హెచ్ పి ప్రీతి, ఎస్ టి ఎస్ శ్రీను, అమన్, ఏఎన్ఎం వనజ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉప సర్పంచ్ స్థానంలో మామ మునెప్ప పెత్తనం



**గద్వాల జనవరి 27 ( వుదయం ప్రతినిధి) :**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలం కుచినెర్ల గ్రామంలో సోమవారం రోజు77.వ గణతంత్ర దినోత్సవం వేడుకలు భాగంగా ఉప సర్పంచ్ వీరేష్ స్థానంలో మామ మునెప్ప పెత్తనం చట్టానికి విరుద్ధంగా రాజ్యాంగానికి విరుద్ధంగా పదవులను అనుభవిస్తున్నారు కొద్దిరోజులతోపాటు కంటిన్యూగా పెదవులను అల్లుని పేరుతో మామ అనుభవిస్తూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలలో ఉప సర్పంచ్ పదవి బాధ్యత మునెప్ప అనబడే వ్యక్తి అనుభవిస్తున్నాడు అని కుచినెర్ల గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు

# మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

**నారాయణపేట జనవరి 27 (వుదయం ప్రతినిధి) :**

నారాయణపేట జిల్లాలోనీ నాలుగు మున్సిపాలిటీలు నారాయణపేట,మక్తల్, కోస్గి, మద్దూరులో వార్డు ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సీ.ఎస్. కే రామకృష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినీ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్ల లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ ల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ల కు సూచించారు. గత నెల డిసెంబర్ లో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఆమె తెలిపారు. అనంతరం ఎన్నికల కమిషనర్ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. కాగా నారాయణ పేట కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వీసీ లో పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయిందని, ఈ నెల 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుం దని, నామినేషన్ల ప్రక్రియ మొదలుకుని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, తుది జాబితా, గుర్తుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహణ కు ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ప్రక్రియ వరకు ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా మున్సిపల్ కమిషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామచందర్ నాయక్, నోడల్ అధికారులు సాయిబాబా, జాన్ సుధాకర్, అబ్దుల్ ఖలీల్, రహమాన్, మున్సిపల్ కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, శ్రీ రాములు, నాగరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మను దర్శించుకున్న శివకుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ జనవరి 27(వుదయం ప్రతినిధి) :**

నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామంలో జరిగే సుప్రసిద్ధ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో భాగంగా మంగళవారం మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, యువ కులు, రైతులు అందరూ సంతోషంగా ఉండాలని ఎల్ల మ్మ తల్లిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ,మాజీ చైర్మన్ బండి వేణుగో పాల్, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ల పంపిణీ



**జిన్నారం జనవరి 27 (వుదయం ప్రతినిధి)**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్ట్మాస్టర్ ప్రియా పాల్గొని వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్ నగదును స్పేస్ రికగ్నైజ్ విధానంలో లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలని ఆమె తెలిపారు. పెన్షన్లు నేరుగా లబ్ధిదారుల చేతికి అందడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

అపరిశుభ్రతపై ఆగ్రహంవిద్యార్థుల ఆరోగ్యం, విద్య విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు

**సిద్దిపేట ,జనవరి 27 ( వుదయం ప్రతినిధి) :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంగళవారంపాత ఎల్లెంకి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి గారు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు వంటగది, డైనింగ్ హాల్ మురికిగా ఉండటం గమనించిన కలెక్టర్.. సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం ప్రాంగణాన్ని డిటర్జెంట్‌తో శుభ్రం చేసిన తర్వాతే వంట ప్రారంభించాలని, విద్యార్థులకు భోజనం వడ్డించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. హెచ్చరించిన గంట వ్యవధిలోనే కలెక్టర్ తిరిగి పాఠశాలకు చేరుకుని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. శుభ్రం చేసిన తర్వాత పరిసరాలు బాగున్నాయని, ఇదే విధానాన్ని ప్రతిరోజూ కొనసాగించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం (ఇడ్లీ, అన్నం, చిక్కుడు కాయ, గుడ్డు, సాంబారు) గురించి ఆరా తీశారు. వంటలు రుచికరంగా ఉండాలని, స్టోర్ రూమ్‌లోని సరుకులను హాజరుకు అనుగుణంగా వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన కామన్ డైట్ మెనూ అమలు చేయడంతో పాటు, నాణ్యమైన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.



## పేద ప్రజల అభయహస్తం సీఎంఆర్ఎఫ్

–పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం జనవరి 27 (వుదయం ప్రతినిధి)**



ఆపద సమయంలో పేద ప్రజల అభయ హస్తంగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన ఆరేళ్ల శంకర్ కు ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఎల్ వో సి పత్రాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. శంకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ మేరకు ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో శంకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

పురపాలక సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు సమీక్ష సమావేశం పురపాలక కమీషనర్ మెహమూద్ షేక్.




**కల్వకుర్తి జనవరి 27 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్ర ఎన్నికల నియమావళిని అమలు చేయాలని పురపాలక కమిషనర్ మహమ్మద్ షేక్ పేర్కొన్నారు మంగళవారం కార్యాలయంలో అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినందున కల్వకుర్తి పురపాలక సంఘం నందు ఎన్నికల నిర్వహణకు అవసరమగు ఏర్పాట్లు అనగా మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని, నేటి నుండి నామినేషన్స్ తీసుకొనుటకు రిటర్నింగ్ అధికారులకు అవసరమగు ఏర్పాట్లు చేసినట్లు మరియు కార్యాలయం నందు నామినేషన్ సమర్పించేవారి కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం నందు సబ్ ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్, మేనేజర్ రాజకుమారి నోరి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించాలి

నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందితేనే ఆర్థికాభివృద్ధి సాధ్యం.జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, 27 జనవరి, (వుదయం ప్రతినిధి)**




సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో మంగళవారం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు మరియు యూనిట్లను ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కానందున, యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఎంచుకున్న రంగాల్లో లబ్ధిదారులకు 6 రోజుల పాటు రోజువారీ వేతనంతో శిక్షణ ఇచ్చి, అనంతరం సర్టిఫికెట్లు, బ్యాంకు రుణాల సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.సెట్విన్ కేంద్రంలో కంప్యూటర్, హోటల్ మేనేజ్మెంట్, టెక్నికల్, భవన నిర్మాణ రంగాలకు సంబంధించిన కోర్సులతో పాటు మహిళల కోసం ప్రత్యేక కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అంగన్వాడీ మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు పిల్లల మేధస్సును పెంచే ఏకాగ్రత కోర్సులలో శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చదువుకున్న వారికి డిప్లొమా కోర్సులు చదువుకోని వారికి ఉపాధి కోర్సులు ఉన్నాయని, యువత ముఖ్యంగా హోటల్ మేనేజ్మెంట్ మరియు భవన నిర్మాణ రంగాల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సెట్విన్ సెంటర్ పనితీరును రుణాల పంపిణీని తాను నిరంతరం పర్యవేక్షిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ శిక్షణ అధికారి అమీనా భాను, మేనేజర్ శ్రీనివాస్, ఎల్డీఎం హరిబాబు, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ దుల్హాన్ సింగ్ బీస్ట్, డిపిఎంయు శిరీష, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం'

రాష్ట్ర యువత నాయకులు వెంకటేష్ గౌడ్



**జిన్నారం జనవరి 27 (వుదయం ప్రతినిధి)**

జిన్నారం మున్సిపాలిటీలోని ఊట్లలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పార్టీ రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు దేశానిర్దేశం చేశారు. స్థానిక నేతలతో మమేకమై గెలుపు వ్యూహాలను రచించాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలను నేరుగా కలుస్తూ ఓటర్ల నాడిని తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులను ఏకం చేస్తూ ప్రచార పర్వంలో దూసుకుపోవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అంతిమంగా మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరేల ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య నామినేషన్ల స్వీకరణ

: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం.

**కరీంనగర్, జనవరి 27 (వుదయం ప్రతినిధి):**

నగరంలో రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో, రేపటి నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల ప్రక్రియను అత్యంత భద్రతతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం భద్రతా ఏర్పాట్లపై మీడియాకు వివరాలు వెల్లడించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని రెండు భవనాలలో మొత్తం 15 గదులను నామినేషన్ల స్వీకరణ కోసం కేటాయించారు. ఇక్కడ 33 మంది రిటర్నింగ్ అధికారులను నియమించగా, ప్రతి గది వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ తెలిపారు.నామినేషన్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరం వరకు కఠినమైన యాక్సెస్ కంట్రోల్ అమలులో ఉంటుందని,ఈ పరిధి దాటి అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని తెలిపారు. భద్రతలో భాగంగా నామినేషన్ కేంద్రాల భవనాల ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించనున్నారు. ప్రమాదకర ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మంటలు అంటుకునే వస్తువులు ఇతర అనధికారిక వస్తువులను నామినేషన్ కేంద్రాల్లోకి తీసుకురావడంపై కఠిన నిషేధం విధించారు.కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 25 నుండి 30 శాతం వరకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు సీపీ తెలిపారు. ఈ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అదనపు బలగాలను మోహరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని, అభ్యర్థులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లతో కలిసి నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసిన భవనాలు, గదులను మంగళవారం సందర్శించారు.






## రంజాన్ పండగ ఘనంగా జరుపుకోవాలి

.జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) రంజాన్ మాసం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తు పండగ ఏర్పాట్లలో భాగంగా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పోలీస్ శాఖ అధికారులు పీస్ కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలతో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ పీస్ కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలు మాట్లాడిన అంశాలు నోట్ చేసుకున్నామని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని మసీద్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమ నిర్వహణ బ్లీచింగ్ చల్లడం డస్ట్ బిన్ లు ఏర్పాటు వంటి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ పంచాయితీ అధికారులను ఆదేశించారు విద్యుత్ నిరంతరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ సి టి జి ఎన్ పి సి డి ఎల్ ఆదేశించారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుకుండ అందరూ కలిసి రంజాన్ పండగను ఘనంగా జరుపుకోవాలని ఇందుకు మత పెద్దలు సహకరించాలని అధికారులందరు సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని

### శివాలయంలో ప్రతిష్టించనున్న మహాబలిపురం మరకత లింగం

**జిన్నారం జనవరి 27(వుదయం ప్రతినిధి) :**



జిన్నారం మున్సిపల్ కేంద్ర శివారులోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మించిన జీవన జ్యోతిర్లింగ శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆలయంలో ప్రత్యేకంగా మరకత లింగం ప్రతిష్టాపన చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. కాగా మహాబలిపురం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన మరకత లింగం ఆలయంలో ప్రతిష్టిస్తే ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఫిబ్రవరి 18 నుంచి 22 వరకు చేపట్టేందుకు కమిటీ సభ్యులు, పెద్దలు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) కలెక్టరేట్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సమ్మక్క సారలమ్మ వన దేవతల మేడారం మహా జాతర జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న నేపథ్యంలో దర్శనాలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు జిల్లా నుండి ఆర్టిసి బస్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు వన దేవతల దర్శనాలకు వెళ్లే భక్తులు జాగ్రత్తగా వెళ్లి భక్తి శ్రద్ధలతో దేవతల కృప పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి కె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల పరిశీలన...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 15వ వార్డు ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 2 కోట్ల 50 లక్షలతో 15 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను చేపట్టగా ఇట్టి నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల 1వ వార్డులో 17 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను 4వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ శంకులపల్లి లో డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయడంతో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం చేయటం జరిగిందని జగిత్యాల పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.పట్టణంలో అన్ని కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని జగిత్యాల పట్టణ ధర్మపురి గొల్లపల్లి రోడ్డు బైపాస్ రోడ్డు పైప్ లైన్ సమస్య పరిష్కారానికి 1 కోటితో టెండర్ ప్రక్రియ పూర్తయిందని జగిత్యాల తిప్పనపేట బ్లాక్ స్పాట్ రోడ్డుకు 16 కోట్ల నిధులు మంజూరు

అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభించుకుంటామన్నార ఈ కార్యక్రమంలో నాయకులు తోట మల్లికార్జున్ కుసరి అనిల్ క్యాదాసు నాగయ్య క్యాదసు నవీన్ శరత్ రావు ఏనుగుల రాజు చుక్క నవీన్ కూతురు రాజేష్ తాజా మాజీ కౌన్సిలర్ లు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్డు నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులు మంజూరు...

**6 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని గ్రామస్తులకు అందజేత...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడమే కాకుండా అందుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాన్ని స్థానిక నాయకులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు ఎకిన్ పూర్ గ్రామం కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణానికి మంగళవారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఎకిన్ పూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మీడియా సమావేశం...

జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ లో గెలిచి ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు రాష్ట్రంలోనే అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయని సీనియర్ నాయకులు పని కట్టుకొని విమర్శలు చేస్తున్నారన్నారు జగిత్యాల పట్టణంలో సరైన మాస్టర్ ప్లాన్ లేక లేఅవుట్ లేక ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టారు గత అధికారుల నిర్లక్ష్యం ఇందుకు ప్రధాన కారణం అన్నారు ఎల్ ఎల్ గార్డెన్ దగ్గర కనీస రోడ్డు సౌకర్యం కోసం ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్డు కు భూమి పూజ చేస్తే సీనియర్ నాయకులు దాన్ని పరిశీలించి కల్వర్టు లేదని రోడ్డు వెడల్పు సరిగా వేయడం లేదని విమర్శలు చేసి చివరకు అభివృద్ధికి అడ్డం పడ్డారని ధర్మ సముద్రం నుండి చింతకుంట వరకు కాలువలు కబ్జాకు గురైంది ఎవరి హయంలోనో ప్రజలందరికీ తెలుసునని విమర్శ కోసం కాదు ప్రజలకు వివరణ కోసం చెప్తున్నానన్నారు సీనియర్ నాయకులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని పరిశీలించి నాపై విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని కోరుట్ల మెట్పల్లి ధర్మపురి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ఇంకా పూర్తి కాలేదని ఇది రాష్ట్ర స్థాయి సమస్య జగిత్యాలలో మాత్రమే పూర్తయి ఇక్కడ ప్రారంభించుకున్నామని బీట్ బజార్ ప్రాంత రైతులు గంగపుత్రులు జగిత్యాల రిటైల్ హోల్ సేల్ వ్యాపారస్తులు అందరితో మాట్లాడడం జరిగిందని జిల్లా స్థాయి అధికారులతో సైతం మార్కెట్ ప్రారంభం గురించి చర్చించడం జరిగిందన్నారు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంట్రాక్టర్



కు 9 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని సీనియర్ నాయకులు ఎలాంటి ప్రాథమిక సమాచారం లేకుండా ఇష్టారీతిన విమర్శలు చేస్తూ ప్రభుత్వం పై నా పై బురద జల్లే ప్రయత్నం చేస్తూ వారి హోదాను వారే దిగజార్చుకుంటున్నారన్నారు వారి పై నాకు గౌరవం ఉంది

ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు ఎమ్మెల్యే గా ఉండి యావర్ రోడ్డును 900 మీటర్ల మేర 100 ఫీట్ల వెడల్పు చేయడం జరిగిందని యావర్ రోడ్డు విస్తరణ కు పూర్తిగా కట్టుబడి ఉన్నానని అసత్య ప్రచారాలు ఆరోపణలు ప్రజలు నమ్మరని సీనియర్ నాయకులు గతంలో రోడ్ల మంత్రిగా ఉండి అనంతారం బ్రిడ్జికి శంకుస్థాపన చేసి శిలాఫలకం గాలికి వదిలేశారని పట్టణంలో 14 జోన్ల మార్పు చేయక అనుమతులు రాక ప్రజలు ఇబ్బంది పడ్డారు ధరూర్ తాటిపల్లి బైపాస్ రోడ్డు రైల్వే గేట్ సమస్య తో 10 ఏండ్లు మూతపడిందని రైతు బజార్ పరిస్థితి చెప్పాల్సిన పని లేదన్నారు గొల్లపల్లి రోడ్డు విస్తరణ చేస్తే దానికి అడ్డం పడ్డారని పట్టణంలో మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ మాత్రమే తీసుకు వస్తే ధర్నాలు చేసి రైతులను రెచ్చగొట్టి అభివృద్ధికి అడ్డం పడ్డారు నా కృషి తోనే యావర్ రోడ్డు 100 ఫీట్లు జీవో తీసుకురావడం జరిగిందని ఇప్పటి నిర్మాణాలు చూస్తే అర్థమవుతుందన్నారు నూక పల్లి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసి ఎలాంటి పూరోగతి లేకుండా మూలకు పడ్డాయని కవిత సహకారంతో 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు తో నూక పల్లి ఇందిరమ్మ కాలనీకి కొత్త కళ

వచ్చిందని 34 కోట్ల రూపాయల తో మౌలిక సదుపాయాలు కల్పన చేయటం జరిగిందని కవిత ఓటమికి నేను కారణమంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు ఒకరి ఓటమి చూసి సంబరపడే నైజం కాదు నాది కాదని ముఖ్యమంత్రి బిడ్డ ను ఓడించేంత కుతంత్ర నాది కాదు అభివృద్ధి మాత్రమే నా లక్ష్యం అన్నారు జగిత్యాల అభివృద్ధి పేరిట సొంత లాభం స్వలాభం పొందుతున్నారని విమర్శలు చేస్తున్నారు సీనియర్ నాయకుల వద్ద వారి దగ్గరీ కాంట్రాక్టర్లు అనేక మంది టెండర్లు వేశారు పనులు మాత్రం చేయట్లేదు అలాంటి వారితో పనులు చేయించి జగిత్యాల అభివృద్ధికి సహకరించండని కోరారు వారు కమిషన్లు ఇస్తే తీసుకుంటే నాకు ఎలాంటి ఇబ్బంది లేదని నాకు అన్ని విధాలుగా ఆర్థికంగా మంచిగా ఉన్నానని గత 30 ఏళ్లుగా సాయిరాం కన్స్ట్రక్షన్స్ పనులు చేస్తుంది కోనసీమ కన్స్ట్రక్షన్స్ వారు ఎన్నో పనులు చేశారు వారు ఎవరి మనిషి అని అందరికీ తెలుసునన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధి ధ్యేయంగా విస్తృతంగా సేవ చేయడానికి నాణ్యమైన పనులు చేపట్టడానికి ఎక్కడా లేని విధంగా 4,500 నిర్మాణం కోసం ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నానన్నారు త్వరలోనే ధర్మపురి రోడ్డులో గంగపుత్రుల కోసం స్ట్రీట్ వెండింగ్ జోన్ కింద మున్సిపల్ ద్వారా వారికి షాపులు వేయిస్తానన్నారు జగిత్యాల మున్సిపాలిటీ అవినీతిమయం అని సీనియర్ నాయకులు అంటున్నారు అవినీతి చేసిన అధికారులపై ఏసీబీ దాడులు విజిలెన్స్ దాడులు జరిగి అవినీతి అధికారులు జైలుకు వెళ్లారు కొందరు సస్పెండ్ అయ్యారు నేను ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉంటే నాకు అవినీతితో సంబంధం ఉంటే వారు జైలుకు వెళ్లేవారా అని ప్రశ్నించారు నాకు సంబంధం లేదు కనుకనే వారు జైలుకు వెళ్లారు అవినీతి అధికారులు ప్రజలకు తెలుసు కాబట్టే అన్ని వార్డుల్లో మెజార్టీ ఇచ్చారని చిన్నచిన్న కాంట్రాక్టర్లు పని చేయడానికి 15 ఫైనాన్స్ జనరల్ ఫండ్ ఉన్నాయని యుఐడిఎఫ్ స్కీమ్ నిబంధనల ప్రకారం 5 కోట్ల పైన మాత్రమే కాంట్రాక్టర్ లు టెండర్ వేసుకోవచ్చునన్నారు రాయికల్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి టెండర్ లు ఇంకా ఆన్లైన్లో తెరిచి ఉన్నాయని సీనియర్ నాయకులు మీ దగ్గర వారితో టెండర్ వేయించి పనులు పూర్తి చేసి జగిత్యాల అభివృద్ధికి మీ వంతుగా కృషి చేయండి కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్ దామోదర్ రావు జిలానీ దుమాల రాజ్ కుమార్ జగిత్యాల పట్టణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది...

**అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం...**
**కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల జనవరి 27 (వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు అనారోగ్య సమస్యల వల్ల ఆసుపత్రిలో చేరి ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటుందని తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 14 లక్షల 77 వేల రూపాయల విలువగల 36 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం క్రీళ్లపట్ల పెద్దపీట వేస్తున్నారని గడిచిన రెండు సంవత్సరాల వ్యవధిలో సుమారు ఐదు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి సహాయనిధి పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రిలో చేరి వైద్య నిమిత్తం ఖర్చు అయిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు 18 కోట్ల 70 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లు డ్రైనేజీలు కల్వర్టులు వంటి అభివృద్ధి పనులను ఇటీవల కోరుట్ల పట్టణంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రారంభించడం జరిగిందని త్వరలోనే పనులు పూర్తయ్యే విధంగా అధికారులను కోరినట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రైతు భరోసా బోనస్ ఇందిరమ్మ



ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు కోరుట్ల మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆ దిశగా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని ఇటీవల కోరుట్ల పట్టణ కావేరి గార్డెన్లో జరిగిన ఓ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడే ప్రత్యక్షంగా చెప్పడం జరిగిందని కావున టికెట్లు రానివారు అధైర్య పడకుండా టికెట్లు వచ్చిన వారిని గెలిపించుకునే బాధ్యత టికెట్లు రాని వారిదేనని టికెట్లు రాని వారికి రాబోయే రోజుల్లో తప్పకుండా నామినేటెడ్ పదవులు వచ్చేలా కృషి చేస్తామన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకొని ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టిన వారికి ప్రత్యేక బహుమతులను కూడా అందజేయడం జరిగిందన్నారు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో 70 గ్రామపంచాయతీలకు గాను 48 గ్రామపంచాయతీలు అనగా సుమారు 48 శాతం గ్రామ సర్పంచులను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడం జరిగిందన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన కేసీఆర్ ఇండ్లు నాణ్యత లోపంతో నిర్మించబడ్డాయని అవి పెచ్చులు ఊడిపోతున్నాయని తెలిపారు వారికి కూడా త్వరలోనే తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు కోరుట్ల పట్టణంలో ఇప్పటివరకు 600 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడ్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడి రత్నాకరావు చేసిన అభివృద్ధి తప్ప కోరుట్లలో గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ కు వెళ్లే ప్రధాన రహదారి ఇబ్బందిగా ఉందని స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని గత పది సంవత్సరాలుగా స్థానికులు అనేక ఇబ్బందులు పడ్డారని వారి ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఇటీవల అట్టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం..

**ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల జనవరి 27 (వుదయం ప్రతినిధి) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన 43 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గూడు లేని వారికి గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందని ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని కోరారు



గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క అర్హులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు కోరుట్ల పట్టణంలో ఇప్పటివరకు సుమారు 600 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తామని

తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి...

***కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు***




మెట్ పల్లి జనవరి 27 (వుదయం విలేఖరి) పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తోందని అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు మెట్ పల్లి పట్టణ వెల్లుల్ల రోడ్డులో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో మెట్పల్లి పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 14 లక్షల 99 వేల 800 రూపాయల విలువ గల 34 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మెట్పల్లి మండల పట్టణానికి సంబంధించిన వివిధ హోదాల నాయకులు కార్యకర్తల తో కలిసి పంపిణీ చేశారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం క్రీడల పట్ల పెద్దపీట వేస్తున్నారని గడిచిన 20 నెలల వ్యవధిలో సుమారు 5 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రి లో చేరి వైద్యం నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసింది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నీ వర్గాల ప్రజలను అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు కావున ప్రజలందరూ ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# రికన్సిలియేషన్ ను త్వరగా పూర్తి చేయాలి..

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత**

జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశంలో ఖరీఫ్ 2025?26 మార్కెటింగ్ సీజన్కు సంబంధించి పెండింగ్లో ఉన్న వరి మరియు గన్నీ సంచుల రీకన్సిలియేషన్ అంశాలపై విస్తృతంగా చర్చించారు ఖరీఫ్ 2025?26 సీజన్ కు సంబంధించిన వరి గన్నీ సంచుల రీకన్సిలియేషన్ పనులను ఈ నెల జనవరి చివరి నాటి వరకు తప్పనిసరిగా పూర్తి చేయాలని అదనపు



కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత జిల్లా సహకార అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులకు స్పష్టమైన సూచనలు ఇస్తూ ఆదేశించారు ఈ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరగకుండా సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు అదే విధంగా రాబోయే రబీ 2025?26 మార్కెటింగ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని వరి కొనుగోళ్లు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమగ్రంగా సిద్ధంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత సూచించారు ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ జిల్లా సివిల్ సప్లయ్ అధికారి జితేందర్ రెడ్డి జిల్లా మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయున్ని సన్మానించిన కలెక్టర్



జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) దక్షిణభారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన ఉపాధ్యాయుని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సన్మానించారు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కడకుంట్ల అభయ్ రాజ్ తయారు చేసిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అభయ్ రాజును అభినందించారు ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ రాయికల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగరాజం రాపర్తి నర్సయ్య జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు

# నాణ్యమైన భోజనం ప్రతి విద్యార్థి హక్కు

## విద్యార్థుల కడుపు నింపడంలో నిర్లక్ష్యం వహిస్తే వంట ఏజెన్సీలను ఉపేక్షించే ప్రసక్తే లేదు జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట, జనవరి 27 ( వుదయం ప్రతినిధి )సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని వేములవాడ కామన్ సమీపంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలు తీరును జిల్లా కలెక్టర్ హైమావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం, సొరకాయ టమాటా కూర మరియు సాంబారును స్వయంగా పరిశీలించి నాణ్యతను పరీక్షించారు. ఈ సందర్భంగా వంట ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, విద్యార్థులకు సరిపడనంత ఆహారాన్ని వడ్డించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కూరగాయల కొరత సాకుతో మెనూను ఉల్లంఘిస్తే సహించేది లేదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వెంటనే వంట సిబ్బందిని మార్చాలని పాఠశాల ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో



ముచ్చటించిన ఆమె, కడుపు నిండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు భోజనం చేస్తున్న సమయంలో మధ్యలో లేవకూడదని, వంట సిబ్బందే స్వయంగా విద్యార్థుల వద్దకు వెళ్లి అడిగి మరీ వడ్డించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు ఆహార విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.

# ఉత్తమ్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

**: బొల్లం మల్లయ్య యాదవ్**

కోదాడ, జనవరి 27 (వుదయం)దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి ఘటనకు కారణమైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులపై ఎస్సీ?ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, అలాగే కేసును ప్రభావితం చేస్తున్న ఉత్తమ్‌ను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలోని తన స్వగృహంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అఓఖీఈ కేసు పేరుతో అమాయక దళిత యువకుడిని చిత్రహింసలకు గురిచేసి మరణానికి దారితీసిన ఘటనను తొక్కిపెట్టేందుకు ఉత్తమ్ దంపతులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డితో పాటు ఉత్తమ్ దంపతుల పాత్రపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఖాళీ



సూట్‌కేసుతో కోదాడకు వచ్చిన ఉత్తమ్ వేల కోట్ల ఆస్తులకు ఎలా పడగలెత్తాడో ప్రజలకు తెలుసన్నారు. కమిషన్లు లేకుండా కాంట్రాక్టులు ఇవ్వని అవినీతి చరిత్ర అందరికీ తెలిసిందేనని విమర్శించారు. లిఫ్ట్ ఇరిగేషన్, గృహ నిర్మాణ శాఖ, పౌరసరఫరాల శాఖల్లో జరిగిన అవినీతిపై తన వద్ద ఆధారాలున్నాయని తెలిపారు. ఉత్తమ్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి లేఖ రాసినట్లు వెల్లడించారు. విచారణను ప్రభావితం చేసే అవకాశమున్నందున ముందుగా ఉత్తమ్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని సూచించారు.

తాను భయపడే వ్యక్తిని కాదని, రాజకీయాల్లో రాజీలేని పోరాటం కొనసాగిస్తానని బొల్లం స్పష్టం చేశారు.

# మేడారం వెళ్తున్న చిన్నపిల్లల తల్లిదండ్రులకు సూచనలు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు

జైపూర్,జనవరి 26(వుదయం విలేకరి)మేడారం సమ్మక్క సారక్క దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరలో చిన్నపిల్లల తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా మేడారం బస్టాండ్ సమీపంలో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు చిన్నపిల్లల వివరాలు,,మొబైల్ నెంబరు, తదితర వివరాలు తెలిపి చిన్నపిల్లల చేతికి ట్యాగ్ ను ధరించడం వలన తప్పిపోయిన పిల్లలు త్వరగా తల్లిదండ్రులను చేరుకునేందుకు టెక్నాలజీ ఆధారిత భద్రతా చర్యలు ప్రధానంగా అమలు చేస్తున్నామని తెలంగాణ పోలీసులు ప్రకటించారు. భద్రత టెక్నాలజీని భక్తులు వినియోగించుకునేందుకు సోషల్ మీడియలో వీడియో క్లిప్ ద్వారా అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టారు. వోడాఫోన్,ఐడియా తో కలిసి జియో ట్యాగ్ ఆధారంగా తప్పిపోయిన వ్యక్తులను కనిపెట్టే ట్రాకింగ్ వ్యవస్థను సిద్ధం చేశామన్నారు. జాతర మార్గాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో పిల్లలు, వృద్ధుల వివరాలను నమోదు చేసుకుని జియో ట్యాగ్లు వేయించుకోవాలన్నారు. వివరాలను తెలుగు, ఆంగ్లం, తమిళం ,హిందీ భాషల్లో నమోదుకు అవకాశం కల్పించామని తెలిపారు. ట్యాగ్ను ధరించిన వారు తప్పిపోతే క్యూఆర్ కోడ్ ఆధారంగా సులభంగా కనిపెట్టవచ్చునన్నారు. జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణే లక్ష్యం

**బాధ్యతా యుతమైన విధులతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పండి రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ హైమావతి దిశానిర్దేశం**

సిద్దిపేట, జనవరి 27 (వుదయం ప్రతినిధి) జిల్లాలో రాబోయే మున్సిపల్ ఎన్నికలను అత్యంత పగడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లాలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలను అందరి సహకారంతో విజయవంతంగా పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో చేర్యాల, దుబ్బాక, గజ్వేల్ మరియు హుస్నాబాద్ మున్సిపాలిటీల్లోనూ ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు మరియు కౌంటింగ్ ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే సూచనలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని



సూచించారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ అందించిన 'ఎలక్షన్ కరదీపిక'ను ప్రతి రిటర్నింగ్ అధికారి ఒక భగవద్గీతలా భావించి, అందులోని మార్గదర్శకాలకు అనుగుణంగానే విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని, పూర్తి నిబద్ధతతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలను ప్రశాంతంగా ముగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్, రమేష్, మాస్టర్ ట్రైనర్ అయోధ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఐఓసీలో నామినేషన్ల కోలాహలం క్షేత్రస్థాయిలో కలెక్టర్ హేమావతి పరిశీలన

గజ్వేల్, జనవరి 27 వుదయం ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు గజ్వేల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఎూఅ) ముస్తాబైంది. మంగళవారం జిల్లా కలెక్టర్ కె. హేమావతి ఐఓసీని సందర్శించి, నామినేషన్ల స్వీకరణ కోసం చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షించారు. గజ్వేల్ పట్టణ పరిధిలోని 20 వార్డులకు సంబంధించిన నామినేషన్లను ఐఓసీలోనే స్వీకరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు, వారి అనుచరుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున.. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బారికేడ్లు, క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ కమిషనర్‌కు దిశానిర్దేశం చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలి. రిటర్నింగ్ అధికారులకు కావాల్సిన అన్ని వసతులు కల్పించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను విజయవంతం చేయాలి అని ఆదేశించారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో సమర్థతను చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో రెవెన్యూ అధికారులు పోలీసు ఉన్నతాధికారులు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కెసిఆర్ నగర్‌ను కొత్త వార్డుగా ప్రకటించాలి

**కలెక్టర్‌కు కాలనీవాసుల వినతి**

వుదయం , సిద్దిపేట ప్రతినిధి, జనవరి 27:సిద్దిపేట పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కెసిఆర్ నగర్ కాలనీని ప్రత్యేక వార్డుగా ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీవాసులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సుమారు 2400. కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీ ద్వారా మున్సిపాలిటీకి ఏటా సుమారు రూ. 7.5 కోట్ల ఆదాయం వస్తోందని వారు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా కాలనీకి ప్రజాప్రతినిధి లేకపోవడంతో తమ సమస్యలు చెప్పుకునే అవకాశం లేక మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మూడు పోలింగ్ బూత్‌లు (61, 63, 65) ఏర్పాటు చేస్తున్నప్పటికీ కాలనీకి వార్డు హోదా ఇవ్వకపోవడం అన్యాయమని వాపోయారు. ప్రస్తుతం కాలనీలో భూగర్భ మురికి కాలువలు, తాగునీటి సరఫరా, ఎస్పైతో కూడిన పోలీస్ స్టేషన్, స్మశాన వాటిక, ఫంక్షన్ హాల్,



బస్టాండ్, నర్సాపూర్ బీట్ రోడ్డు వెడల్పు, వీధి లైట్ల ఏర్పాటు వంటి సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దొంతుల సురేష్, నీలం రమేష్, గడ్డమీద యాదగిరి, కారం కంటి సాయి, గోషిక దత్తాత్రి, కరీం, జాంగిర్, ఆంజనేయులు, పథకం నాగరాజ్, కరీం,నదీమ్, నాగరాజు, సద్దాం, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు. కాలనీని కొత్త వార్డుగా ప్రకటించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

# ఎన్నికల వేళ పటిష్ట నిఘా?

## ధర్మపురిలో పోలింగ్ కేంద్రాల పరిశీలన?

## జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి?

ధర్మపురి, జనవరి 27(వుదయం ప్రతినిధి):ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. దీనిలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి,ఎస్ బి డిఎస్పీ వెంకటరమణ,సీఐ రాం నరసింహా రెడ్డి,ఎస్సై లు మహేష్, ఉదయ్ కుమార్,సతీష్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లతో కలిసి మంగళవారం ధర్మపురి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఆయా కేంద్రాల వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లు,మౌలిక వసతులను ఆమె స్వయంగా తనిఖీ చేశారు.??ఈ సందర్భం గా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముంద స్తు చర్యలు చేపట్టాలని స్థానిక అధికా రులను ఆదేశించారు. సమస్యాత్మక కేంద్రాలను



గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించనున్నట్లు తెలిపారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నామని వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్,తాగునీరు,దివ్యాం గుల కోసం ర్యాంపుల సౌకర్యం వంటి అంశాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధన లను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

***అన్వర్ పాషాకు రూ. 2.20 లక్షల చెక్కు అందజేతమంత్రి పొంగులేటి చొరవతో ఆర్థిక వెసులుబాటు***



ఏదులాపురం జనవరి 26(వుదయం మున్సిపాలిటీ : అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసానిచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన షేక్ అన్వర్ పాషా కుమారుడు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా ధనం వెచ్చించారు. ఈ విషయాన్ని స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేయించారు. మంత్రి సిఫారసుతో ప్రభుత్వం నుంచి రూ. 2,20,000 మంజూరయ్యాయి. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు అన్వర్ పాషా ఈ చెక్కును అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రికి, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు.

**..జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి...**

జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు ఎన్నికలు నిర్వహించే జగిత్యాల రాయికల్ ధర్మపురి కోరుట్ల మెట్ పల్లి మున్సిపాలిటీ.లకు రేపటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరుగుతుందని నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిబంధన ఉంటుందని నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉ ంటుందన్నారు నామినేషన్ల దాఖలు సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారుఅభ్యర్థులకు పోలీసుల సూచనలుఅభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలి ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలి కుల మత ప్రాంత వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలని వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్ అభ్యర్థి పేరు ప్రదర్శించాలని నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదు నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు మద్దతుదారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయనికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతించబడును రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి మరో ఇద్దరికి మాత్రమే అనుమతించబడుతుంది

# యువత భవిష్యత్తుకు బంగారు బాటలుగజ్వేల్‌లో గంప నాగేశ్వరరావు మోటివేషన్ క్లాస్ పోస్టర్ ఆవిష్కరణ



గజ్వేల్, జనవరి 27 ( వుదయం ప్రతినిధి)ఒక్క మీటింగ్ మీ జీవితాన్ని మార్చేస్తుంది అనే నినాదంతో యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు లయన్స్ క్లబ్ గజ్వేల్‌లో ఒక భారీ మోటివేషన్ ప్రోగ్రామ్‌కు శ్రీకారం చుట్టింది. మంగళవారం గజ్వేల్ పట్టణంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అందులో భాగంగానే యువతీ యువకులు తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీలలో (ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 వరకు) ప్రముఖ మోటివేషన్ స్పీకర్ లయన్ గంప నాగేశ్వరరావు మరియు పలువురు ప్రముఖ వక్తలు విద్యార్థులకు, యువతకు దిశానిర్దేశం చేయనున్నారు. 18 ఏళ్లు పైబడిన యువతీ యువకులు, విద్యార్థులు మరియు ఉద్యోగస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇప్పటికే పలు కళాశాలల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపామని, గజ్వేల్ పరిసర ప్రాంత యువత పెద్ద ఎత్తున తరలివచ్చి తమ జీవితాలను మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, పరమేశ్వర చారి, నేతి శ్రీనివాస్, రామ్ పనిధర్ రావు, గుడాల రాధాకృష్ణ, మల్లేశం గౌడ్, డాక్టర్ కుమారస్వామి, దొంతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ పై సమీక్ష సమావేశం

**...జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన (ఫౌండేషనల్ లిటర్లి అండ్ న్యూమరసి))పై సమీక్షా సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లాలోని ఎంఈఓ లకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ప్రగతి పైన చర్చించడం జరిగిందిమండలాల వారీగా పిల్లలు చదవడం రాయడం కూడికలు తీసివేతలు గుణకరాలు భాగరహారాలలో మండలాల వారీగా సమీక్ష చేసి రేపటి నుండి జరిగే ప్రాథమిక స్థాయి లో జరిగే సమావేశాలలో పాఠశాల వారీగా డేటా ను విశ్లేసించూకొని ఉపాధ్యాయులకు లక్ష్యం నిర్దేశించి రాబోయే 40 రోజులలో అందరు విద్యార్థులు కనీస అభ్యసన స్థాయిలు సాధించేలా ప్రణాళిక వేసుకోవాలని తిరిగి తరగతి గదులలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు పదవ తరగతి లో పిల్లలు అందరూ ఉత్తీర్ణులు అయ్యేవిధంగా వెనక బడిన పిల్లలకు ప్రత్యేక తరగతులలో సందేహాలను నివృత్తి చేసి 100శాతం ఫలితాలను సాధించేలా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో డిఈఓ కే రాము రాష్ట్ర పరిశీలకులు కుమారి కావ్య చంద్రశేఖర్ రెడ్డి అన్ని మండలాల ఎంఈఓ లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పాల్గొన్నారు



# రంజాన్ పండగ ఘనంగా జరుపుకోవాలి

...జగిత్యాల జనవరి 27 (వుదయం ప్రతినిధి) రంజాన్ మాసం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తు పండగ ఏర్పాట్లలో భాగంగా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పోలీస్ శాఖ అధికారులు పీస్ కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలతో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ పీస్ కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలు మాట్లాడిన అంశాలు నోట్ చేసుకున్నామని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని మసీద్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమ నిర్వహణ బ్లీచింగ్ చల్లడం డస్ట్ బిన్ లు ఏర్పాటు వంటి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ పంచాయితీ అధికారులను ఆదేశించారు విద్యుత్ నిరంతరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ సి టి జి ఎన్ పి సి డి ఎల్ ఆదేశించారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుకుండ అందరూ కలిసి రంజాన్ పండగను ఘనంగా జరుపుకోవాలని ఇందుకు మత పెద్దలు సహకరించాలని అధికారులందరు సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పోలీస్ శాఖ అధికారులు పీస్ కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు